www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -138 సోమవారం 29 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారు



జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి

ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదు

2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే..

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేది

ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చింది

జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారు

కల్వకుర్తి: ప్రజావినికిడి,జూలై 28

దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళులు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు. జైపాల్‌రెడ్డి వల్ల పదవులకు గౌరవం వచ్చింది.. జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశారు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో మిగతాది 4లో...



## గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- మంత్రి కేటీఆర్ మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారని
- కేసీఆర్ ప్రభుత్వ చర్యల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు
- హిట్లర్‌ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు
- గత ప్రభుత్వంలో ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టం
- రైతులకు వీలైనంత మేలు చేయాలని మేం భావిస్తున్నాం.

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మాజీ మంత్రి కేటీఆర్ మళ్లీ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ చర్యల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. జలసౌధలో అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించారు. నీటిపారుదల శాఖకు మిగతాది 4లో...

## ఇక సెంటిమెంట్‌కు సెలవు

- సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటినుంచి ఎక్కువగా సెంటిమెంట్‌నే ఫాలో అవుతూ వచ్చిన కేసీఆర్
- ఆయన కారు నెంబర్ కూడా అన్నీ కలిపితే ఆరు అంకే వస్తుంది
- జిల్లాల సంఖ్య పెంచినప్పుడు కూడా 10 ఉమ్మడి జిల్లాలను 33 జిల్లాలుగా ప్రకటించారు.
- ప్రతి ఎన్నికలకు ముందు కేసీఆర్ సిద్ధిపేటలో కొలువైన కోయినాపల్లికి వెళ్లి అక్కడ వెంకటేశ్వరునికి పూజ చేయించి తన నామినేషన్ దాఖలు చేసేవారు
- ఈ మధ్య ఏ ఒక్కటీ కలిసిరావడం లేదు
- పార్లమెంట్ ఎన్నికలలోనూ ఒక్క సీటు సాధించుకోలేకపోయారు



ప్రజావినికిడి, హైదరాబాద్ జూలై 28

తొలి తెలంగాణ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కేసీఆర్ ఎక్కువగా సెంటిమెంట్ నే ఫాలో అవుతూ కనిపించారు. ఆయన లక్కీ నెంబర్ ఆరు కావడంతో ఏ పని తలపెట్టినా ఆరు అంకె కలిసొచ్చేలా కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చేవారు. ఆయన కారు నెంబర్ కూడా అన్నీ కలిపితే ఆరు అంకే వస్తుంది. జిల్లాల సంఖ్య పెంచినప్పుడు కూడా 10 ఉమ్మడి జిల్లాలను 33 జిల్లాలుగా ప్రకటించారు. మూడు ప్లస్ మూడు కలిపితే ఆరు. ఇదే సెంటిమెంట్ తో సారు కారు పదహారు అంటూ పార్లమెంట్ మిగతాది 4లో...





## విపక్షాల్లో నాయకత్వ పోరు

- నీతి ఆయోగ్ ఉదంతంపై బీజేపీ
- మీడియా దృష్టిని ఆకర్షించేందుకే మమతా బెనర్జీ ఢిల్లీ చేరుకున్నారు
- కాంగ్రెస్ నిర్ణయాన్ని గుడ్డిగా అనుసరించబోననే సంకేతాలు పంపుతూ తాను స్వతంత్రంగా వ్యవహరిస్తానని చాటేందుకే ఆమె నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యారు

## ప్రపంచంలోనే హైస్పీడ్ ఇంటర్నెట్

- ఒక్క సెకనులో 2 లక్షల సినిమాలు డౌన్‌లోడ్
- ఏకంగా సెకనుకు 402 టెరాబిట్ల డేటా ట్రాన్స్ ఫర్
- కొత్త సాంకేతికతను రూపొందించిన ఆస్టన్ వర్సిటీ శాస్త్రవేత్తలు
- ఇప్పుడున్న ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లతోనే డేటా ప్రసారం



## తెలంగాణ ప్రాజెక్టులకు జలకళ

రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి

క్రమ క్రమంగా పెరుగుతోన్న నీటిమట్టం

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి కొనసాగుతోన్న వరద



ప్రజావినికిడి, హైదరాబాద్ జూలై 28

వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టినప్పటికీ రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. క్రమ క్రమంగా నీటిమట్టం పెరుగుతోంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద కొనసాగుతోంది. ఇన్ ఫ్లో 940 క్యూసెక్కులుగా ఉండగా.. ప్రస్తుత నీటిమట్టం 1,389 అడుగులు కాగా ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1405.అడుగులుగా ఉంది. టీఎంసీల పరంగా చూస్తే ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలు, ప్రస్తుతం 3.663 టీఎంసీలుగా ఉంది. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టింది. మిగతాది 4లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## శ్రీ సిద్ధి వినాయక టాలెంట్ స్కూల్ లో బోనాల పండుగ ఘనంగా నిర్వహణ..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మనసురాబాద్ డివిజన్ లో ని సిద్ధి వినాయక టాలెంట్ స్కూల్లో బోనాలు పండుగ ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ బోనాల గురించి,మాట్లాడుతూ, బోనాలు పెద్ద పండుగ తెలంగాణ ప్రజలు తమ సంస్కృతిని చిహ్నంగా భావిస్తూ అత్యంత వైభవంగా జరుపుకునే పెద్ద పండుగ,ఈ బోనాలకు శతాబ్దాల చరిత్ర ఉంది ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరుపుకునే అత్యంత ప్రాముఖ్యత గల పండుగ తెలంగాణలో అన్ని ప్రాంతాలలో జరుపుకుంటారు. బోనం అంటే రుచిగా వండిన భోజనం మట్టి కుండ ఇత్తడి బొండగలో పసుపు పాలు చక్కెర తో రుచిగా వండుతారు. పసుపు కుంకుమలతో వేపాకు తోరణాలతో అలంకరించి డప్పు వాయిద్యాలతో పోతురాజు వేషధారణతో అందరూ కలిసి బోనాలను తీసుకుని గుడి దగ్గర సమర్పిస్తారు. బోనాల పండుగ వలన ప్రజలకు మసూచి కలరా వ్యాధులను రాకుండా ఆ తల్లి కాపాడుతుంది అని కొన్ని వందల సంవత్సరాల నుండి జరుపుకుంటున్న ఈ ఆచారమే బోనాల పండుగ ఆషాడ మాసంలో ప్రాంతాల వారిగా తెలంగాణ రాష్ట్ర మొత్తంలో చాలా ఘనంగా జరుపుకునే పండుగ అని విద్యార్థినీ విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగినది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్ అభిశిక్త్, ప్రిన్సిపాల్, స్టాఫ్ నెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల పండుగ



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వనస్థలిపురం పరిధిలోని మహంకాళి ఆలయంలో బోనాల పండుగ ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ,ప్రతి ఏటా ఇదే విధంగా బోనాల పండుగను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.ఆ అమ్మవారి దయవల్ల ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంజన్ కుమార్ గౌడ్,మౌనిష్,చరణ్ గౌడ్,సాయి చింటూ, మహంకాళి యూత్ అసోసియేషన్ సభ్యులు సందీప్, కన్నయ్య, ప్రవీన్, దినేష్,యశ్వంత్, నాని,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి
### : ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..



ప్రజావినికిడి,(నందిగామ):
నందిగామ అయ్యప్ప టెంపుల్ పృథ్వి కాలని లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ,
ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని పృథ్వి కాలనిలో కాలని వాసుల ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ఈ బోనాల పండుగ పెద్దగా తెలంగాణ ప్రజలు ఎంతో సంప్రదాయంగా గోప్పగా ఈ ఆషాడ మాసంలో జరుపుకునే పండుగ అని అన్నారు.ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని,దుష్ట శక్తుల నుండి రక్షణ కల్పించాలని అమ్మవారిని ప్రార్థించానని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం కాలనీ వాసులు అంత కలిసి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




# చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి అధికారికంగా పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న
## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..







ప్రజావినికిడి,(చార్మినార్):
చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాల కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున కుటుంబ సమేతంగా పాల్గొని..అమ్మవారికి అధికారికంగా పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. అనంతరం అలయం వెలుపల మీడియాతో మాట్లాడిన మంత్రి.

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్..**

భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి. కరోనా వంటి మహమ్మరులు రాకుండా అమ్మవారు ప్రజలందరిని కాపాడలని కోరుకోవడం జరిగింది. గత సంవత్సరం వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారు.. ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలి..పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి.అఖిలపక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డెజైన్ తో కొత్త ఉస్మానియా దవాఖాన నిర్మిస్తాం.హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల ప్రజల ఆరోగ్యాలను దెబ్బతిస్తున్న మూసి నదిని ప్రక్షాళన చేస్తున్నాం.పాత బస్తీ స్థితిగతులను మార్చేందుకు మెట్రోను విస్తరిస్తున్నాం.
హైదరాబాద్ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించాం.మేడిగడ్డ బ్యారేజి కుంగడంలో కుట్ర ఉందన్న బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించాలని అడిగిన విలేకర్ల ప్రశ్నకు.. దేవాలయం దగ్గర రాజకీయాలు మాట్లాడటం భావ్యం కాదన్న మంత్రి..మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది కేటీఆరే..అయినా కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఎలా కుంగుతుందని ప్రశ్నించారు..
పోటీ చేసిన సగం సీట్లలో డిపాజిట్లు రానీ ఆ పార్టీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.అని అన్నారు.

## వివిధ కాలనీ లలోని బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న:కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
ఆదివారం రోజు బోనాల పండుగసందర్భంగా కొత్తపేట డివిజన్ వివిధ కాలనీలలో ప్రజనివాస్ ఫేస్1,ఆర్బీఐ కాలనీ, జనప్రియా అపార్ట్మెంట్స్,రాజీవ్ గాంధీ నగర్ ఫేస్,1%ఌ%2 భరత్ నగర్ ఫేస్ 1%ఌ%2 శివమ్మ నగర్, అంబేద్కర్ నగర్ లలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం కాలనీ వాసులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.వారితో పాటు మంచి రాజేష్,గట్టు మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి..





ప్రజావినికిడి,(మహేశ్వరం): మహేశ్వరం నియోజకవర్గము పరిధి ఆర్కే పురం డివిజన్లో శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం,ఎన్టీఆర్ నగర్ పేస్ 3 లో జరుగుతున్న బోనాలు ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి.పి. సబితా ఇంద్రారెడ్డి బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రా రెడ్డి కి స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలకడం జరిగినది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి కి వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని చాటింది "బోనం"

**- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..**

**షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ సంస్కృతికి నిదర్శనంగా బోనాల పండుగ నిలిచిందని తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలతో బోనం పండుగ ఎంతో సుప్రసిద్ధమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం భీమారం గ్రామంలో ఆదివారం జరిగిన బోనాల పండుగకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాములు మాజీ ఉప సర్పంచ్ వీరేష్ గుప్తా గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు యువ నాయకులు శివచారి, మధు, సుధీర్ తదితరులు హాజరయ్యారు. అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని సాయి బాలాజీ కాలనీ, అయ్యప్ప కాలనీ, చటాన్ పల్లి,బాబా నగర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి బోనాల వేడుకలకు ప్రత్యేక ఆహ్వానాలపై హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి బాలాజీ కాలనీ,చటాన్ పల్లిలో ప్రాంతంలో జరిగిన బోనాల పండుగ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తదితర స్థానిక టిఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. వారితో కలిసి వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ దేవతలను ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించుకొని అమ్మవారికి బోనం సమర్పించుకునే పండుగ ఇది అని అన్నారు.గ్రామంలో ఎలాంటి చీడపీడలు వ్యాపించకుండా అనాదిగా వస్తున్న బోనాల పండుగ ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదని నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక గ్రామీణ వాతావరణంలో జరిగే ఇలాంటి గొప్ప ప్రాంతీయ పండుగలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు.దేశ విదేశాల్లో బతుకమ్మ, బోనాల పండుగ వైవిధ్యాన్ని చాటిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్,తెలంగాణ మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్, కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, శ్రీశైలం గౌడ్,సుధీర్, తినుపాక ప్రభాకర్, గుట్ట రాజు,కోచగంటి భాను శర్మ,ఎస్పీ శివ, వెంకన్న బాబు,రైతు సమితి మాజీ అధ్యక్షుడు తాండ్ర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 29 జూలై 2024

# ఘనంగా తొట్టెల ఊరేగింపు



ప్రజావినికిడి,(అంబర్ పేట): అంబర్పేట నియోజకవర్గంలోని గంగానగర్లో అంగరంగ వైభవంగా తొట్టెల ఊరేగింపు పోతరాజుల విన్యాసం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్కే బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని నాలుగవ ఆదివారం రోజున బోనాల పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా మహంకాళి, బంగారం మైసమ్మకు భక్తులు అధిక సంఖ్యలో బోనాలను సమర్పించా రాన్నారు. సోమవారం నాడు బలిగంప కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బస్తీ వాసులో తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఘటం ఊరేగింపు



ప్రజావినికిడి, (సైదాబాద్): ఆషాడం మాసం బోనాల పండుగ సందర్భంగా సిలాంకోటి పరివారంలో అంగరంగ వైభవంగా పోతారాజుల విన్యాసంతో డోలు, డప్పు వాయిద్యాలు, శివ సత్తుల మధ్య ఆట పాటలతో ఘటం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు,బస్తి వాసులు బంధువుల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా సిలాంకోటి దేవేందర్ మాట్లాడుతూ, ఆశాడమాసం అంటేనే ప్రతి ఒక్కరికీ బోనాలు గుర్తుకు వస్తాయన్నారు. అమ్మవారికి ప్రతి సంవత్సరం ఘటం, తొట్టేలతో కుర్మగూడ నల్ల పోచమ్మ దేవాలయానికి వెళ్ళడం జరుగుతుందన్నారు. పూజ అనంతరం అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ చల్లగా వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,భక్తులు,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస బోనాల పండుగ వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు...

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్



ప్రజావినికిడి,( కుత్బుల్లాపూర్): ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో,బస్తీలలో అమ్మవారి ఆలయ కమిటీ వారు నిర్వహించిన బోనాల ఉత్సవాలకు,వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,
కె.యం.ప్రతాప్ విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ,అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గరిగే రమేష్ ముదిరాజ్,హరిబాబు, బూడిద కార్తీక్ గౌడ్,షేక్ బాబుమియా, శంకర్,నర్సింగ్ రావు,పోచయ్య, మహమ్మద్ షాకీర్,షేక్ గౌస్,లింగం, బిజిలి కృష్ణ, మాద రమేష్,అచ్చిబాబు, శరభయ్య, లక్ష్మణ్,మురళి, సామల నర్సింహారెడ్డి, కవాడి చంద్రారెడ్డి,పెద్ది మల్లేషం,సామల శంకర్ రెడ్డి,జిట్టా బలవంత రెడ్డి,కవాడి జైపాల్ రెడ్డి, మాలగొని వెంకటేష్ గౌడ్,గోనె భూపాల్ రెడ్డి,భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం బోనాల పండుగ వేడుకల్లో

### పాల్గొన్న టీపీ సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):వివిధ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకుబోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ లో వివిధ కాలనీలలో అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, దండే రాజు,శ్రీనివాస్ గౌడ్,అన్వర్,అంజద్,యూసఫ్,ఆసిఫ్, బావార్చి ఆసిఫ్, హర్భజన్ సింగ్, మరలింగ,పవన్ శరభారెడ్డి పాషా మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలి

### :ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 132- జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్లలో నిర్వహిస్తున్న బోనాల వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ, అమ్మవారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్,పోలే శ్రీకాంత్, గ్రామ పెద్దలు బల్వంత్ రెడ్డి,నరసింహారెడ్డి, పెద్ది మల్లేశం, జంగారెడ్డి,భూపాల్ రెడ్డి, నాయకులు మాక్సూద్ భాయ్, నార్లకంటి శ్యామ్, కుంటా వేణు,నల్ల వేణు గౌడ్,నల్ల ప్రసాద్ గౌడ్,రాఘవరెడ్డి, మురళి గౌడ్,సిద్ధిక్, ఇబ్రహీం,సాజిత్,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్బంగా ఫలహారం బండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం, గణేష్ నగర్,చంద్రా నగర్ లలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో నార్లకంటి ప్రతాప్,కూన మహేష్ గౌడ్,వర్మ,శివ,మూర్తి, ఈశ్వర్,శ్యామ్,ప్రణీత్,వరుణ్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆషాఢ మాస బోనాల పండగ సందర్భంగా ఆలయాలను సందర్శించిన

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా ఆలయాలను సందర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి,పాడి పంటలు బాగా పండాలని,రైతులు సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాలు సందర్శించిన కొలన్ హన్మంత్ రెడ్డి...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): తెలంగాణ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అలాగే దుండిగల్ మున్సిపాలిటీ పలు ఆలయాలకు ముఖ్యఅతిథిగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాస బోనాల పండుగ సందర్భంగా పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు..

### పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి.. కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అలాగే జిహెచ్ఎంసి పరిధిలోని పలు డివిజన్ లలో ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు అమ్మ వార్ల దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పలుప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

# ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు..

?

### డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): ఆషాడ మాస అమ్మవారి బోనాలను పురస్కరించుకొని ఆదివారం వివిధ ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరికీ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు.

# సిసీ రోడ్డును ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ...





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 26వ వార్డు కేవిఆర్ వ్యాలిలో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ...అనంతరం కేక్ కట్ చేసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు,కాలనీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నరసింహ బస్తి పరిధిలో బోనాలు ఊరేగింపులో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని సమతుల్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం..

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" :కమ్మదనం ఫారెస్ట్ రేంజ్ వనమహోత్సవ కార్యక్రమం..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
పర్యావరణాన్ని సమతుల్యం చేయడమే ప్రభుత్వ ప్రత్యేక లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామ ఫారెస్ట్ రేంజ్ లో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వనమోహత్సవ కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. కమ్మదనం గ్రామపంచాయతీ పరిధిలోని ఫారెస్ట్ రేంజ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికీ గురుకుల పాఠశాల విద్యార్థినీలతో పాటు స్థానిక నాయకులు ఫారెస్ట్ అధికారులతో అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని 1950లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పట్లో కేంద్రమంత్రిగా ఉన్న కేఎం.మున్షి నాంది పలికారని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లు మొక్కలు పెంచడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఆయన తెలిపారు. అలాగే ఒక్కొక్క వ్యక్తి ఐదు నుంచి పది మొక్కల పెంచాలన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కమ్మదనం ఫారెస్ట్ రేంజ్ వనమహోత్సవ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవీందర్ గౌడ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అజీజ్, కమ్మదనం మాజీ ఎంపీటీసీఅరుణమ్మ అంజయ్య, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ డిప్యూటీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి వెంకట్రామ్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బాబర్ ఖాన్, కమ్మదనం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కమ్మదనం గురుకుల పాఠశాల విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# భరత్ నగర్ లో బోనాల జాతర

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జులై28,
లష్కర్ బోనాలను పురస్కరించుకుని ఎల్బీనగర్ భరత్ నగర్ పేజ్ 2 లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాలనీ మాజీ అధ్యక్షుడు కొత్త వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తపేట్ డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, శివగంగా కాలనీ మాజీ అధ్యక్షుడు అంబాల మల్లేష్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు అని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ యాదవ్, రామ్ చరణ్ గౌడ్,
కొత్త శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు

-మొదటిపేజీ తరువాయి

చెందిన సలహాదారులు, కార్యదర్శులు, ఈఎన్సీలు, కింది స్థాయి అధికారులు రివ్యూలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఉత్తమ్ సంచలన ఆరోపణలు చేశారు.

**ప్రాజెక్ట్ ప్లాన్ లోపభూయిష్టం**

"కేటీఆర్ జోసెఫ్ గోబెల్ రామారావు అనిపేరు పెట్టుకుంటే మంచిది.. గోబెల్‌ను కేటీఆర్ మించిపోయారు. హిట్లర్‌ను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ.. గ్లోబల్ అవాస్తవాలు చెప్పి ప్రేరేపించారు" అని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్ట్ ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టంగా చేపట్టారని ఆరోపించారు. కేటీఆర్ మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద మరింత స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద అంబేద్కర్, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేయాలని గత కాంగ్రెస్ ప్రభుత్వం పనులు తలపెట్టిందని గుర్తుచేశారు. తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో దాని పనులు కొనసాగించారని అన్నారు. ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హెూదా కూడా అడిగారని గుర్తుచేశారు. రూ.85 వేల కోట్లకు వ్యయం పెంచారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు.

**కేసీఆర్ గొప్పలు చెప్పుకున్నారు..**

"కాళేశ్వరంపై కేటీఆర్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం. గత ప్రభుత్వంలో ప్లాన్, నిర్వహణ, నిర్మాణం లోపభూయిష్టం. రైతులకు వీలైనంత మేలు చేయాలని మేం భావిస్తున్నాం. ఐదుగురు రిటైర్డ్ ఇంజినీర్లతో కమిటీ. మేడిగడ్డ ప్రారంభం



నుంచే 3 బ్యారేజీల నుంచి లీకేజీలు. మేడిగడ్డ పునాదుల నుంచే సరిగా పనులు జరగలేదు. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులు పణంగా పెట్టి ప్రాజెక్టు కట్టలేదు. తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టి ప్రాజెక్టు కట్టారు. రాష్ట్ర ప్రజలపై భారం మోపారు. రీ డిజైనింగ్, రీ ఇంజినీరింగ్‌తోనే మేడిగడ్డ కుంగింది. ఆ నిర్వాకం ముమ్మాటికీ మాజీ సీఎం కేసీఆర్‌దే. ఆయన స్వయంగా డిజైన్ చేశానంటూ గొప్పలు చెప్పుకున్నారు. కట్టినప్పుడు, కూలినప్పుడు అధికారంలో ఉన్నది మీరే. కూలిన 47 రోజుల తర్వాత కాంగ్రెస్ అధికారం చేపట్టింది. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన పాపం బీఆర్ఎస్‌దే. వాస్తవాలను వక్రీకరించడం గులాబీ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. కమీషన్లకు కక్కుర్తిపడి ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టారు. ఇప్పటికైనా గోబెల్ ప్రచారం ఆపండి" అని మంత్రి ఉత్తమ్ హితవు పలికారు.

ప్రాజెక్టులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు

తెలంగాణ ఆర్థిక బడ్జెట్‌లో నీటిపారుదల రంగం మీద స్పష్టత వచ్చిందని తెలిపారు. రూ. 10,820 కోట్లు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కేటాయించిందని వివరించారు. ఎక్కడ పనులు అగాయో.. ఎవరికి డబ్బులు ఇవ్వాలనేది సమీక్షలో చర్చ జరిగిందని వెల్లడించారు. వానకాలంలో కొన్ని చోట్ల వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాధాన్యత ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యానించారు.

**కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారు..**


ఈ ఆర్థిక ఏడాది నీటిపారుదల శాఖలో రూ.10,820 కోట్ల పనులకు ఆర్థిక శాఖ అనుమతిచ్చిందని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. నీటిపారుదలకు సంబం ధించి అన్ని చెరువుల నుంచి జలాశయాల వరకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి చర్చించామని అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో కొత్త చాప్టర్ ప్రారంభించాలని.. అది రైతులకు ప్రజలకు మేలు జరగాలని సమీక్ష చేశామని తెలిపారు.


**6.30 లక్షల ఎకరాలకు నీరు..**

సంవత్సరంలో 6.30 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు కొత్త ప్రాజెక్టు చేపట్టామని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి సంవత్సరం 6 నుంచి 6.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు ఇవ్వాలని ప్లాన్‌తో ముందుకు వెళున్నామని వివరించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షించి పనుల పరిశీలించాలని చర్చిస్తామని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి అధికార దుర్వినియోగం చేయమని కమీషన్‌ల కక్కుర్తి కోసం ప్రాజెక్టులు కట్టమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రధానమంత్రి మన్ కీ బాత్ 112వ ఎపీసోడ్ కార్యక్రమాన్ని షాద్ నగర్ బిజెపి లీగల్ సెల్ అడ్వకేట్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలోవీక్షించిన బిజెపి నాయకులు..

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ అందే బాబాయ్య..**





ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ మున్సిపాలిటీ లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కోరమోని హరి భూషణ్ పటేల్, శేరి విష్ణువర్ధన్ రెడ్డి ఓబిసి మోర్చా షాద్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ మల్చలం మురళి బీజేవైఎం సీనియర్ నాయకులు వంశీ, ఉపాధ్యక్షులు
మల్చలం రాము, మంగ విజయకుమార్, రంగన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస బోనాల పండుగ వేడుకలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సురేష్ రెడ్డి...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ రాజీవ్ గృకల్ప, సాయిబాబా నగర్, రామ్ రెడ్డి నగర్, వీరస్వామి బస్తి, సంతోష్ నగర్, ముత్యాల బస్తి, మైత్రి నగర్, సూరారం కాలనీ, డీపీ కాలనీ సుభాష్ నగర్, పోచమ్మ గుడి లో అమ్మవారిని దర్శించుకుని..ప్రత్యేక పూజలలో పాల్గొన్న 130 డివిజన్ కార్పొరేటర్ హేమాత సురేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బస్తి కమిటీ సభ్యులు, జిఎస్ఆర్ మిత్ర బృందం, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక సెంటిమెంట్‌కు సెలవు

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలలోనూ సక్సెస్ సాధించారు. కొత్త సచివాలయం ఏర్పాటు సమయంలోనూ కీలక 6 ఫైళ్లపై సంతకాలు చేసిన కేసీఆర్ తన కార్యాలయాన్ని కూడా ఆరో ఫ్లోర్ లో ఏర్పాటు చేసుకున్నారు. అసెంబ్లీ ఫలితాల చేదు అనుభవంతో తన పార్టీ కార్యాలయం వాస్తును కూడా మార్చేశారు. ఇక కేసీఆర్ కోయినాపల్లి సెంటిమెంట్ అందరికీ తెలిసిందే. ప్రతి ఎన్నికలకు ముందు కేసీఆర్ సిద్ధిపేటలో కొలువైన కోయినాపల్లికి వెళ్లి అక్కడ వెంకటేశ్వరునికి పూజ చేయించి తన నామినేషన్ దాఖలు చేసేవారు. ఇప్పటికీ అదే సెంటిమెంట్ ఫాలో అవుతున్నారు. ఏ కార్యక్రమానికి వెళదామనుకున్నా చేతి భుజానికి దట్టీ కట్టించుకుని వెళ్లడం కూడా ఆనవాయితీగా వస్తోంది. ఎన్నికల ప్రచారమైనా, కార్యకర్తల సమావేశమైనా ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ చేతి భుజానికిక దట్టీ కట్టించుకుని వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఘోర ఓటమిని చవిచూసిన కేసీఆర్‌కు ఈ మధ్య ఏ ఒక్కటీ కలిసిరావడం లేదు. పార్లమెంట్ ఎన్నికలలోనూ ఒక్క సీటు సాధించుకోలేకపోయారు. పైగా పార్టీ నుంచి ఎమ్మెల్యేలు క్యూకట్టి మరీ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, అటు కుమార్తె కవిత లిక్కర్ కేసులో తీహార్ జైలులో ఉండటం, తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను వెలికి తీస్తున్నామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెట్టడం వీటన్నింటితో విసిగి వేసారిపోయిన కేసీఆర్ ఇకపై సెంటిమెంట్ ను పక్కన పెట్టేద్దామని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలకు తొలి సారి ప్రతిపక్ష నేత హోదాలో అడుగుపెట్టారు కేసీఆర్. అయితే చేతికి మాత్రం ఎప్పటిలాగానే దట్టీ లేదు. అంతకు ముందు కేసీఆర్ ఎక్కడికి వెళ్లాలన్నా మాజీ హోం మంత్రి మహమ్మద్ ఆలీని




పిలిపించుకుని దట్టీ కట్టించుకునేవారు. అదే సెంటిమెంట్ ను కొన్ని సంవత్సరాలుగా పాటిస్తూ వచ్చారు. అయితే మొన్నటి అసెంబ్లీలో అడుగుపెట్టే వేళ కేసీఆర్ భుజానికి దట్టీ లేకపోవడంతో చర్చనీయాంశం అయింది. మహమ్మద్ ఆలీ సైతం కేసీఆర్ వద్దకు రాలేదని సమాచారం. ఒక వేళ ఆయన రాకున్నా ఫోన్ చేసి పిలిపించుకునేవారు కేసీఆర్. ఈ సారి అలాంటిదేమీ జరగలేదంటే సెంటిమెంట్ పక్కకు పెట్టినట్లేనా అని జనం చర్చించుకుంటున్నారు. సెంటిమెంట్ ప్రకారం పోతుంటే అన్నీ రివర్స్ అవుతున్నాయి ఈ మధ్య. పాత సచివాలయానికి సైతం వాస్తు ప్రకారం బాగుండకపోవడంతో పాత సచివాలయం వాస్తు మార్పులతో రెండో సారి అధికారంలోకి వచ్చారు కేసీఆర్. అయితే కొత్త సచివాలయం కట్టిస్తే చరిత్రలో మిగిలిపోతామని భావించారు. కానీ అది కాస్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపయోగపడుతోంది. ఇలా వరుసగా తనకి అపశకునాలు కలగడంతో సెంటిమెంట్ పైనే విరక్తి పెంచుకున్నట్లు సమాచారం. ఈ సారి సెంటిమెంట్ పట్టించుకోకుండా ఏ పనైనా చేపట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. దట్టీ సెంటిమెంట్ తో పాటు మిగిలిన సెంటిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టేలా ఉన్నారు.

# వనస్థలిపురం ద్వారకా నగర్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు..

**ఎన్ ప్రవీణ్ కుమార్ గౌడ్**





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): వనస్థలిపురం పరిధిలోని ద్వారకా నగర్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారికి బోనాలు సమర్పించినారు సకల సృష్టి అయిన అమ్మవారిని దేశము రాష్ట్రము సుభిక్షంగా చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించామని అన్నారు. మహిళలు అమ్మవారికి తల్లికి బోనం సమర్పించి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్ రావు చంద్రపాల్ రెడ్డి రమణ వంశీధర్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# అఖిలేష్ రాజీనామా.. కొత్త ప్రతిపక్ష నేత ఎంపిక

**లఖ్‌నవూ :** ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా సమాజవాదీ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాతా ప్రసాద్ పాండేను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అయితే ఇప్పటి వరకు యూపీ అసెంబ్లీలో సమాజవాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కనౌజ్ నుంచి ఎంపీగా అఖిలేష్ యాదవ్ ఎన్నికయ్యారు. దీంతో కర్హల్ అసెంబ్లీ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దాంతో అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక అనివార్యమైంది.

**ఎస్పీ కీలక ప్రకటన...**

అలాంటి వేళ.. ఆ పార్టీ సీనియర్ నేతల్లో ఒకరైన మాతా ప్రసాద్ పాండేను ప్రతిపక్ష నేతగా పార్టీ అధిష్టానం నియమించింది. అలాగే యూపీ అసెంబ్లీలో విప్‌గా పార్టీ ఎమ్మెల్యే కమల్ అక్తర్, రాణిగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ కుమార్ వర్మను డిప్యూటీ విప్‌గా నియమించింది. ఆదివారం లఖ్‌నవూలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కీలక నేతలతో అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సమావేశమైయ్యారు.

**సూపర్ సీనియర్ నేత.. అందుకే...**

అనంతరం ఈ మేరకు సమాజవాదీ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు పార్టీలోని అత్యంత సీనియర్ నేతల్లో మాతా ప్రసాద్ పాండే ఒకరు. ప్రస్తుతం ఆయన ఎటావా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. గతంలో ఏడు సార్లు ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ క్రమంలో రెండు సార్లు యూపీ అసెంబ్లీ స్పీకర్‌గా సైతం మాతా ప్రసాద్ పాండే వ్యవహరించారు.



**లోక్‌సభ ఎన్నికల్లో పుంజుకున్న ఎస్పీ...**

మరోవైపు దేశంలోనే ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక లోక్‌సభ స్థానాలు 80 ఉన్నాయి. అలాంటి రాష్ట్రంలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చాలా స్థానాల్లో ఓటమిని చవి చూసింది. అయితే ఈ ఎన్నికల్లో సమాజావాదీ పార్టీ ఎంపీలు 37 స్థానాలను కైవసం చేసుకుంటే.. బీజేపీ మాత్రం 33 స్థానాలకు పరిమితమైంది.

**ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు..**

దీంతో యూపీలో పార్టీ ఓటమికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కారణమనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అంతేకాదు.. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సైతం యూపీలో పార్టీ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో ఒకటికి రెండు సార్లు సీఎం యోగి, ఆర్ఎస్ఎస్ చీఫ్ భేటీ అయ్యారు. ఇంకోవైపు యూపీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు సైతం ఈ లోక్ సభ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించాయి. దాంతో ఆ యా పార్టీలు సైతం కొన్ని సీట్లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

**సీఎం.. డిప్యూటీ సీఎంల మధ్య పెరిగిన దూరం...**

అదీకాక.. ఉత్తరప్రదేశ్‌లో సీఎం యోగికి డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యల మధ్య దూరం పెరిగిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. అలాగే ఇటీవల పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేశవ్ ప్రసాద్ మౌర్యతోపాటు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ భూపేంద్ర చౌదరి వేర్వేరుగా ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆ క్రమంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పార్టీ చీఫ్ జేపీ నడ్డా సూచించారు. ఇక బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేశవ్ ప్రసాద్ మౌర్య పేరు వినిపిస్తుంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఈ ఏడాది డిసెంబర్‌లో ఎన్నుకునే అవకాశముంది.

## బడ్జెట్‌లో మధ్యతరగతి, యువతకు పెద్దపీట




కేంద్ర బడ్జెట్‌లో మధ్యతరగతి, యువత సహా అన్ని వర్గాల వారికీ మేలు చేసే చర్యలు ప్రకటించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మధ్యతరగతి, యువత, ఎంఎస్ఎంఈలు ఇలా అన్ని వర్గాల వారికీ ఈ బడ్జెట్‌లో ఉపకరించే ప్రకటనలు ఉన్నాయని చెప్పారు. విద్య, ఉన్నత విద్య కోసం సబ్సిడీ లేదా వడ్డీలేని రుణాలను పెద్దసంఖ్యలో అందచేస్తామని, ఇది స్వదేశంలో విద్య, ఉన్నత విద్య అభ్యసించాలని కోరుకునే మధ్యతరగతి కుటుంబాలకు నేరుగా లబ్ధి చేకూర్చుతుందని మంత్రి వివరించారు.

నిర్మలా సీతారామన్ ఆదివారం బెంగళూర్‌లో విలేకరులతో మాట్లాడారు. కర్నాటకకు కేంద్ర ప్రభుత్వం సరైన విధంగా నిధులు కేటాయించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని చెప్పారు. గత పదేండ్లలో కర్నాటకకు కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. కర్నాటకకు కేంద్రం తగినంతగా నిధులు కేటాయించలేదని ప్రభుత్వం ప్రజలను తప్పుదారిపట్టించేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. 2004, 2014 మధ్య ఢిల్లీలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు కర్నాటకకు కేవలం రూ. 81,791 కోట్లు లభించగా, మోదీ పదేండ్ల పాలనలో కర్నాటకకు ఏకంగా రూ. 2,95,818 కోట్లు దక్కాయని చెప్పారు. యూపీఏ హయాంలో కర్నాటకకు రూ. 60,779 కోట్లు గ్రాంట్లు మంజూరు కాగా, మోదీ హయాంలో ఏకంగా రూ. 2.39 లక్షల కోట్లు వచ్చాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు.

# మమతను అవమానించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం

**ముంబై:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన 'నీతి ఆయోగ్' సమావేశంలో పశ్చమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రసంగిస్తుండగా మైక్ కట్టివేయడం ఆమెను అవమానించడమేనని శివసేన నేత సంజయ్ రౌత్ అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండగా మైక్ ఆపేసే ప్రక్రియ ప్రజస్వామ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు. నీతి ఆయోగ్ అంటే ఆర్థిక కమిషన్ అని, దానిని పండిట్ జహహర్‌లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పేరును నీతి ఆయోగ్‌గా మార్చినంత మాత్రాన ఆ పేరు చెప్పి రాజకీయాలు చేయడం ఎంతమాత్రం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల కు అనేక సమస్యలు ఉంటాయని, వాటిని తెలిపేందుకు అవకాశం ఇవ్వాలన్నారు.

**మా సీఎం ఉత్త చేతులతో వచ్చారు..**

కేంద్ర బడ్జెట్‌లో మహారాష్ట్రకు నిధుల కేటాయింపు, పన్నుల పంపిణీ వ్యవహారంపై కూడా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై సంజయ్ రౌత్ విమర్శలు గుప్పించారు. కేంద్రం కేటాయించిన నిధులు దేశ ప్రజలకు చెందినవని, వివిధ పన్నుల రూపేణా వీటిని వసూలు చేస్తుంటారని చెప్పారు. అలాంటప్పుడు మహారాష్ట్రకు బడ్జెట్‌లో దక్కిందేమిటి? అని ప్రశ్నించారు. తమ ముఖ్యమంత్రి ఖాళీ చేతులతో తిరిగొచ్చారని విమర్శించారు.

**మమత వివాదం..**

కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ పాలిత రాష్ట్రాలకే నిధులు కేటాయించి తమ రాష్ట్రాల పట్ల వివక్ష చూపారంటూ పలు రాష్ట్రాల సీఎంలు 'నీతి ఆయోగ్' సమావేశాన్ని బహిష్కరించగా, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. అయితే, సమావేశం నుంచి ఆమె వాకౌట్ చేశారు. తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఆమె ఆరోపించారు. ఏపీ, గోవా, అసోం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సీఎంలు మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇచ్చారని ఆరోపించారు. తదుపరి నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని చెప్పారు. కాగా, మమత ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ప్రసంగానికి కేటాయించిన పూర్తి సమయాన్ని మమత ఉపయోగించుకున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారు. కొందరు ముఖ్యమంత్రులు స్వయంగా రిక్వెస్ట్ చేసుకుని తమ కు కేటాయించిన సమయం కంటే ఎక్కువ సేపు మాట్లాడా రని, వారికి అదనపు సమయం కేటాయించారని చెప్పారు. సీఎం మమతా బెనర్జీతో సహా ఏ ఒక్కరి మైకులు స్విచ్ఛాఫ్ చేయలేదనీ, కేవలం అబద్ధాల ప్రచారానికి మమత దిగారని తెలిపారు.



**నీతి ఆయోగ్ భేటీలో దీదీని అవమానించడం దురదృష్టకరం : కాంగ్రెస్**

నీతి ఆయోగ్ సమావేశంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని అవమానించిన తీరు అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ అన్నారు. పార్లమెంట్‌లో విపక్ష నేతల మైక్ కట్ చేయడం ఇప్పటివరకూ చూశామని, ఇక నీతి ఆయోగ్ సమావేశంలోనూ సీఎంల మైక్‌లు కట్ చేయడం వరకూ కాషాయ పాలకులు వెళ్లడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. మైక్ ఆపేస్తే అందరూ మౌనం దాల్చుతారని బీజేపీ పాలకులు అనుకుంటున్నారని, కానీ దేశ ప్రజలు ఇదంతా గమనిస్తున్నారనేది కాషాయ పాలకులు గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే. నీతి ఆయోగ్ సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను మాట్లాడటం ప్రారంభించిన ఐదు నిముషాల తర్వాత తన మైక్రోఫోన్‌ను ఆపేశారని, అదే సమయంలో మిగతా సీఎంలు చాలాసేపు ప్రసంగించడానికి అనుమతి ఇచ్చారని తెలిపారు. 'ఇది చాలా అవమానకరం. ఇక ముందు జరిగే సమావేశాలకు హాజరు కాబోను' అని ఆమె స్పష్టం చేశారు.

## విపక్షాల్లో నాయకత్వ పోరు




నీతి ఆయోగ్ భేటీలో తనను మాట్లాడేందుకు అనుమతించలేదని, తాను మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. విపక్షంలో నాయకత్వం కోసం పోటీ మొదలైందని బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది పేర్కొన్నారు. నీతి ఆయోగ్ భేటీకి విపక్ష ముఖ్యమంత్రులు హాజరు కారని కాంగ్రెస్ ప్రకటించిన క్రమంలో మీడియా దృష్టిని ఆకర్షించేందుకే మమతా బెనర్జీ ఢిల్లీ చేరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని గుడ్డిగా అనుసరించబోననే సంకేతాలు పంపుతూ తాను స్వతంత్రంగా వ్యవహరిస్తానని చాటేందుకే ఆమె నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యారని చెప్పారు. కాంగ్రెస్ కంటే ఎక్కువగా తాను ఫోకస్ కావాలని ఆమె కోరుకుంటారని చెప్పారు. మమతా బెనర్జీ మైక్‌ను స్విచాఫ్ చేయలేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే స్పష్టం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ఎదుగుదలతో ప్రాంతీయ పార్టీల భవితవ్యం గురించి మమతా బెనర్జీ ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాగా, నీతి ఆయోగ్ సమావేశంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని అవమానించిన తీరు అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ అన్నారు. పార్లమెంట్‌లో విపక్ష నేతల మైక్ కట్ చేయడం ఇప్పటివరకూ చూశామని, ఇక నీతి ఆయోగ్ సమావేశంలోనూ సీఎంల మైక్‌లు కట్ చేయడం వరకూ కాషాయ పాలకులు వెళ్లడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. మైక్ ఆపేస్తే అందరూ మౌనం దాల్చుతారని బీజేపీ పాలకులు అనుకుంటున్నారని, కానీ దేశ ప్రజలు ఇదంతా గమనిస్తున్నారనేది కాషాయ పాలకులు గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. కాగా, ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వాకౌట్ చేసిన సంగతి తెలిసిందే.

## ప్రపంచంలోనే హైస్పీడ్ ఇంటర్నెట్



మీరు వాడే నెట్ స్పీడ్ ఎంత మొబైల్ లో అయితే 4జీ, 5జీతో 100 ఎంబీపీఎస్ వరకు వస్తుంది. ఇంట్లో పెట్టుకునే బ్రాండ్ బ్యాండ్ ఇంటర్నెట్ స్పీడ్ ఒక జీబీపీఎస్ వరకు ఉంటుంది. కానీ ఏకంగా 400 టీబీలకుపైగా ఇంటర్నెట్ స్పీడ్ తెలుసా? అంటే సెకనుకు 4 లక్షల జీబీపీఎస్ స్పీడ్ అన్నమాట. యూకేలోని ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఇంత స్పీడ్ ఇంటర్నెట్ ను సాధించగలిగారు.


**వేర్వేరు వేవ్ లెంత్ లను వినియోగించి..**

సాధారణంగా ఫైబర్ ఆప్టిక్ కేబుళ్లలో నిర్ణీత వేవ్ లెంత్ ఉన్న కాంతిని ఉపయోగించి సమాచారాన్ని ప్రసారం చేస్తారు. కాంతి ద్వారానే డేటా ట్రాన్స్ ఫర్ అవుతుంది. అయితే ఒకే వేవ్ లెంత్ ఉన్న కాంతిని మాత్రమేకాకుండా.. వేర్వేరు వేవ్ లెంత్ లు ఉన్న కాంతిని ఒకే సమయంలో ఉపయోగించడం ద్వారా శాస్త్రవేత్తలు హైస్పీడ్ ఇంటర్నెట్ ను సాధించగలిగారు. ఈ టెక్నాలజీకి జపాన్ శాస్త్రవేత్తలు అనుసరించిన విధానమే మూలం. కొన్నేళ్లుగా దీనిపై పరిశోధనలు చేస్తున్న జపాన్ శాస్త్రవేత్తలు కొన్ని నెలల కింద ఏకంగా 301 టీబీపీఎస్ స్పీడ్ తో డేటాను ప్రసారం చేయగలిగారు. ఇప్పుడు అదే తరహా టెక్నాలజీని మరింత మెరుగుపర్చి ఏకంగా 402 టీబీపీఎస్ స్పీడ్ సాధించినట్టు ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ఇయాన్ ఫిలిప్స్ వెల్లడించారు.

**ఇప్పుడున్న కేబుల్స్ తోనే ఆ స్థాయి స్పీడ్..**

ఆస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఫైబర్ ఆప్టిక్ కేబుళ్ల ద్వారానే 402 టీబీపీఎస్ వేగం సాధించగలిగారు. అంటే కొత్తగా కేబుళ్లను మార్చాల్సిన అవసరం ఉండదు. కేవలం డేటాను ప్రసారం చేసే చోట, రిసీవ్ చేసుకునే చోట చిన్నపాటి పరికరాలు, యాంప్లిఫయర్లను వాడితే చాలని శాస్త్రవేత్త ఇయాన్ ఫిలిప్స్ వెల్లడించారు. త్వరలోనే ఈ టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

## చెత్త అర్బన్ ప్లానింగ్‌కు ప్రజలు భారీ మూల్యం చెల్లిస్తున్నారు




ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ప్రమాదంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. బేస్‌మెంట్‌లో నీటి ఎద్దడి కారణంగా ముగ్గురు విద్యార్థులు మృతికి సంతాపం తెలిపారు. పేలవమైన టౌన్ ప్లానింగ్, ఇన్‌స్టిట్యూట్ల బాధ్యతారాహిత్యానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారన్నారు. ఢిల్లీలోని ఓ భవనంలోని బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరమని రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. గతంలో వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. మౌలిక సదుపాయాల లేమి వ్యవస్థ వైఫల్యమేనన్నారు. బాధ్యతారాహిత్యానికి ప్రతి స్థాయిలో జనం ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతి పౌరుడి హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. వారు సురక్షితంగా జీవించే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఘటనపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రభుత్వం, ఎంసీడీపైనా ప్రశ్నలు సంధించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని.. మానవ నిర్మిత విషాదమన్నారు. బేస్‌మెంట్‌లో కోచింగ్ సెంటర్ ఎలా నడుస్తోంది? వారికి లైసెన్స్ ఉందా? ఈ ప్రశ్నలకు మాకు సమాధానాలు లేవన్నారు. ఒకరినొకరు ప్రశ్నించుకోవడం, ఆరోపణలు చేసుకోవడం చాలా తేలిక అని.. దాంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో నీరు నిండిపోవడంతో ఒక విద్యార్థి, ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన విషయం తెలిసిందే. మృతులను శ్రేయా యాదవ్, తాన్యా సోని, నవీన్ డెల్విన్‌గా గుర్తించారు. ఘటన నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారిద్దరినీ విచారిస్తున్నారు.

# మహిళ ఫిర్యాదు.. టీఎంసీ మరో నేత అరెస్ట్

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. ఆ పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ నుంచి ఆ పార్టీలోని కింద స్థాయి నేతలు వరకు అందరిని వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇటీవల సందేశ్‌కాలీలో టీఎంసీ నేత షేక్ షాజహాన్, చోప్రాలో టీఎంసీ నేత తాజ్‌ముల్‌ల వ్యవహారంపై విమర్శలు వెల్లువెత్తాయి.

**టీఎంసీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ..**

తాజాగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ సైతం వార్తల్లో నిలిచారు. పశ్చిమ బెంగాల్‌లోని కల్నాలో మహిళపై ఆయన దాడి చేశాడు. దీంతో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాడి చేసిన వీడియో ఆధారంగా.. మహిళ ఫిర్యాదు మేరకు గోపాల్ తివారీని అరెస్ట్ చేసినట్లు పోలీసులు వివరించారు. ఫిర్యాదు చేసిన మహిళ నివాసం పక్కన ఖాళీ స్థలంలో గోపాల్ తివారీ ప్రహరి నిర్మించే క్రమంలో వీరి మధ్య ఘర్షణ తలెత్తిందని పోలీసులు తెలిపారు. అయితే తన ఇంట్లోకి గోపాల్ తివారీ ప్రవేశించి.. తనపై దాడి చేశారని ఆమె ఆరోపించింది. అలాగే అతడి అనుచరులు తన కుమార్తెతోపాటు తన అత్తపై దాడి చేశారని సదరు మహిళ తన ఫిర్యాదులో పేర్కొంది.



**మొన్న సందేశ్‌కాలీ.. నిన్న చోప్రా**

పశ్చిమ బెంగాల్‌లోని దేశ సరిహద్దు ప్రాంతంలో సందేశ్‌కాలీ కుగ్రామం. ఈ గ్రామంతోపాటు పరిసర గ్రామాలపై టీఎంసీ నేత షాజహాన్ అజమాయిషీ చెలాయిస్తున్నాడు. ఆ క్రమంలో అతడి కారణంగా సందేశ్‌కాలీలో చోటు చేసుకున్న అక్రమాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి బీజేపీకి ఇదే అంశం ప్రచార అస్త్రంగా మలుచుకుంది. ఇక పశ్చిమ బెంగాల్‌లోని చోప్రాలో ఓ వ్యక్తితో మహిళ అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో నడిరోడ్డుపై వారిద్దరిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేత తజుముల్ విచక్షణారహితంగా దాడి చేశాడు. అందుకు సంబంధించిన వీడియోలు.. అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అయినాయి. ఈ ఘటనపై బీజేపీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు...ఈ ఘటనపై ఆ రాష్ట్ర గవర్నర్ కార్యాలయం సైతం స్పందించింది. ఆ క్రమంలో రాష్ట్రంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల అరాచకాలకు అడ్డు అనేది లేకుండా పోయిందనే విమర్శలు సైతం వెల్లువెత్తాయి. తాజాగా ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ తివారీ వ్యవహారంతో మరోసారి ఆ పార్టీ నేతల ఆగడాలు వెలుగులోకి వచ్చినట్లు అయింది.

**ఓ వైపు బంగ్లాదేశ్‌లో హింసా.. మరోవైపు సీఎం మమత ప్రకటన...**

మరోవైపు.. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. వారికి ప్రజల మద్దతు తోడయింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. దాంతో దేశ్యావ్యాప్తంగా కర్ఫ్యూ విధించారు. అలాంటి వేళ.. బంగ్లాదేశ్ హింసతో బాధితులుగా మారిన వారు బెంగాల్ వస్తే ఆశ్రయం కల్పిస్తామంటూ సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. ఈ ప్రకటనపై బంగ్లాదేశ్ కాస్తా ఘాటుగా స్పందించింది. ఇక కేంద్రంలోని బీజేపీ అయితే సీఎం మమత వ్యాఖ్యలపై మండిపడింది.




# విదాముయార్చి నయా పోస్టర్

## యాక్షన్ కింగ్ లుక్ షేర్ చేసిన మగిజ్ తిరుమేని టీం

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ విదాముయార్చి ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక అప్‌డేట్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు అజిత్‌కుమార్. ఇప్పటికే మూడు పోస్టర్లు విడుదల కాగా నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. తాజాగా అర్జున్ ఫస్ట్ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. అర్జున్ స్టైలిష్ లుక్‌లో రోడ్డుపై నిలబడి ఉండటం పోస్టర్‌లో చూడొచ్చు. ఈ స్టిల్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. తల అజిత్ కుమార్ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలున్నాయని తెలిసిందే. ఈ చిత్రం తర్వాత అజిత్ కుమార్ అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో నటిస్తోన్న ఏకే 63 షూట్‌లో జాయిన్ కాబోతున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో రానున్న ఈ సినిమాపై కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.

# రమ్యా.. బుట్టబొమ్మా!

## ఎక్కడా తగ్గట్లేదేంటి

ప్రస్తుతం సోషల్ మీడియా యూజర్స్‌కు ఎక్కువగా పరిచయం చేయాల్సిన అవసరం లేని సెలబ్రిటీ రమ్య పసుపులేటి గడిచిన ఐదారేండ్లుగా అడపా దడపా, చిన్నా చితకా సినిమాలు చేస్తూ వస్తోంది. 2018లో హుషారు సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఆ తర్వాత ఇప్పటివరకు చెప్పుకోతగ్గ ఏ పెద్ద సినిమాల్లో నటించకున్నా, రావాల్సినంత బ్రేక్ రాకున్నా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే వస్తోంది. సోషల్ మీడియాలో యమా యాక్టివ్‌గా ఉండే రమ్యకు ఫాలోవర్స్ సంఖ్య గట్టిగానే ఉంది. అందుకు తగ్గట్టుగా ప్రతి రోజూ తన ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులు సంతృప్తి పడేలా చేస్తోంది. ప్రస్తుతం వెకేషన్ మోడ్‌లో హాలీడేస్ ఎంజాయ్ చేస్తున్న ఈ అచ్చ తెలుగు అందం చిన్నది అక్కడ వివిధ భంగిమల్లో ఫొటోలు దిగుతూ నెట్టింట రచ్చ లేపుతోంది. తాజాగా సముద్రపు ఒడ్డున బికినీలో దర్శనమిచ్చి యువతకు నిద్ర లేకుండా చేసింది. మీరూ చూసి ఆ అందాలను ఆస్వాదించండి. పబ్లిక్ ప్రాంతాలలో తరుచూ సందడి చేసే ఈ ముద్దుగుమ్మ తన అందంతో ఎదుటివారిని బాగా మెస్మరైజ్ చేస్తోంది. ఆ మధ్య సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మద్దతుగా ఐపీఎల్ మ్యాచ్‌లను చేసేందుకు వచ్చి ఫ్యాన్స్‌లో కొత్త హుషారు తీసుకువచ్చింది. ఇప్పుడిప్పుడే అవకాశాలు పెంచుకుంటున్న ఈ లేత సోయగం ఓ నాలుగైదు తెలుగు చిత్రాలలో కథానాయికగా నటిస్తోంది. తాజాగా రావు రమేశ్ మెయిన్‌లీడ్‌గా రమ్య నటించిన మారుతీనగర్ సుబ్రహ్మణ్యం సినిమా త్వరలో విడుదల కానుంది.





## మోక్షజ్ఞ ఎంట్రీకీ మైథలాజికల్ కథ సిద్ధం!

నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినిమాల్లో ఎంట్రీకి రంగం సిద్ధం అయిన సంగతి తెలిసిందే. ఈ నందమూరి వారసుడు మోక్షజ్ఞ అరంగేట్రం కోసం గత కొంత కాలంగా బాలకృష్ణ సరైన దర్శకుని కోసం అన్వేషించి ఆ అవకాశాన్ని ప్రశాంత్ వర్మకు ఇచ్చారు. హనుమాన్ సినిమాతో తన టాలెంట్ ను పాన్ ఇండియా లెవెల్ లో నిరూపించుకున్నాడు ప్రశాంత్ వర్మ . గతంలో తీసిన జాంబీ రెడ్డి చిత్రం కూడా భారీ విజయాన్ని సాధించింది. మొత్తానికి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ కోసం సరైన దర్శకున్నే ఎంచుకున్నాడని అభిమానుల అభిప్రాయం. ఈ దర్శకుడు మోక్షజ్ఞ కోసం ఒక మైథలాజికల్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రశాంత్ వర్మ నందమూరి మోక్షజ్ఞ తో చేయబోయే సినిమా చాలా ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ను సిద్ధం చేశారని టాక్ . మహాభారతంలోని ఒక ధైర్యవంతుడు అయిన ఒక వీరుని కథ ఆధారంగా చేసుకుని ఈ మైథలాజికల్ కథను సిద్ధం చేసినట్లు సమాచారం. కాగా ఈ కథ గురించి హైలెట్స్ వింటుంటే ఈ చిత్రం చరిత్ర సృష్టిస్తుంది అని ఫిల్మ్ ఇండస్ట్రీలో అంచనాలు మొదలైయ్యాయి. మొత్తం మీద ఓ సంచలనానికి రంగం సిద్ధం చేస్తున్నారు దర్శకుడు ప్రశాంత్ వర్మ. నందమూరి మోక్షజ్ఞ తో చేయబోయే ఈ ప్రాజెక్ట్ ను బాలకృష్ణ రెండో కూతురు తేజశ్విని నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ దర్శకుడు ఇటీవల దాదాపు 30 కోట్ల వ్యయంతో స్వంత ప్రొడక్షన్ ఆఫీస్‌ని కూడా నిర్మించుకుంటున్నాడని సమాచారం. ఈ ఆఫీసులో వంద మంది వరకు వివిధ శాఖలకు చెందిన వారు ఈ ఆఫీసులో పని చేస్తారట. తన సినిమాకు సంబంధించిన ప్రతి పని, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఈ ఆఫీసులోనే జరిగేటట్లు ఏర్పాట్లు చేసుకుంటున్నాడని తెలిసింది.



# ఖండాంతరాల్లో తేజ సజ్జా హనుమాన్

టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం హనుమాన్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా తొలి పాన్ ఇండియా సినిమాగా వచ్చిన ఈ చిత్రం జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. తొలి తెలుగు సూపర్ హీరో సిరీస్‌గా రిలీజైన హనుమాన్ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ఇప్పుడిక ఈ చిత్రానికి కొనసాగింపుగా జై హనుమాన్ కూడా ట్రాక్‌పై ఉన్నదని తెలిసిందే. చాలా కాలానికి హనుమాన్ మరోసారి వార్తల్లో నిలిచింది. హనుమాన్ ఇక ఖండాంతరాల్లో కూడా తన సత్తా చాటేందుకు రెడీ అయింది. ఈ చిత్రం జపనీస్ భాషలో కూడా సందడి చేయనుంది. అక్టోబర్ 4న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు తెలియజేశాడు ప్రశాంత్ వర్మ. జపాన్‌లోని పలు థియేటర్లలో సినిమా తెలుగు వెర్షన్ జపనీస్ సబ్ టైటిల్స్‌తో స్క్రీనింగ్ కానున్నట్టు తెలిపాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్పెషల్ ట్రైలర్ కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. హనుమాన్ తెలుగు రాష్ట్రాల్లో 25 సెంటర్లలో 100 బ్లాక్ బస్టర్ డేస్‌ను కూడా పూర్తి చేసుకుంది. హనుమాన్ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ జీ 5 (తెలుగు) లో, జియో సినిమా (హిందీ)లలో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ అమృతా అయ్యర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి గౌరా హరి-అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు. ఈ మూవీని శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కే నిరంజన్ రెడ్డి తెరకెక్కించారు.

# ధనుష్ కుబేర నయా లుక్ వైరల్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ డైరెక్ట్ చేస్తూ లీడ్ రోల్‌లో నటించిన రాయన్ మంచి టాక్ తెచ్చుకుంటోంది. డైరెక్టర్‌గా మంచి మార్కులు కొటేశాడు ధనుష్. కాగా ఈ స్టార్ హీరో బ్యాక్ టు బ్యాక్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండగా.. వీటిలో ఒకటి కుబేర డి51గా తెరకెక్కుతున్న ఈ మూవీని టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల డైరెక్ట్ చేస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అనే క్యాప్షన్‌తో ఇప్పటికే షేర్ చేసిన చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తున్న ధనుష్ కుబేర ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. తాజాగా ధనుష్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్పెషల్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ధనుష్ గుబురు గడ్డం, మాసిన చొక్కాలో అమాయకంగా కనిపిస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. సోషల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న కుబేర ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కొన్ని రోజుల క్రితం ముంబై షెడ్యూల్‌లో ధనుష్, రష్మిక మందన్నాపై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. మరోవైపు హైదరాబాద్‌లో ధనుష్, అక్కినేని నాగార్జున మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలను కూడా షూట్ చేశారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613